LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# నగరంలోని మొదటి బైనాక్యులర్ విజన్ & ఆర్థోప్టిక్స్ క్లినిక్ ప్రారంభించిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

*డిజిటల్ పరికరాల ఉపయోగం, ఇంటినుంచి పనిచేయడం, మరియు ఆన్లైన్ తరగతులు చిన్న వయసువారిలో మరియు పిల్లలలో బైనాక్యులర్ దృష్టి సమస్యల పెరుగుదలకు దారితీస్తున్నా యి*

**విజయవాడ: 12 జులై 2022:** విజయవాడ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తమ కోడె వెంకటాద్రి చౌదరి (కేవీసీ) ప్రాంగణంలో నగరంలోని మొట్టమొదటి ప్రత్యేక బైనాక్యులర్ విజన్ మరియు ఆర్థోప్టిక్స్ క్లినిక్ ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్లో మొట్టమొదటిసారిగా అందిస్తున్న సేవ.

అన్ని వయస్సుల వర్గాల రోగులకు డిజిటల్ కంటి శ్రమ, దృష్టి సంబంధిత అలసట, తలనొప్పి, చదవడంలో ఇబ్బందులు, ద్వంద్వ దృష్టి, మధ్య మధ్య వచ్చే మెల్ల, మరియు సంబంధిత కంటి సమస్యలకు ఈ క్లినిక్ చికిత్స చేస్తుంది. ఈ తరహాల కంటి సమస్యల చికిత్సకు ప్రత్యేక చికిత్స మరియు కళ్ళద్దాలు అవసరమవుతాయి. బైనాక్యులర్ విజన్ అండ్ ఆర్థోప్టిక్స్ క్లినిక్ 'ప్రిజమ్' కళ్ళద్దాలు, మరియు వృత్తి సంబంధిత అవసరాలకు ఇతర ప్రత్యేక కళ్ళద్దాలలో ప్రత్యేకత కలిగి ఉండటంతోపాటు ఈ వర్గానికి చెందిన కంటి సమస్యల పరిష్కారానికి దృష్టి చికిత్స లేదా కంటి వ్యాయామాలను అందిస్తుంది. లేజీ ఐ (ఆంబ్లియోపియా) ఉన్న పిల్లలకు మరియు పెద్దవారికి వారి బైనాక్యులర్ చూపును పునర్నిర్మాణం చేసుకోవడంలో సహాయపడటానికి వ్యాయామాలనుకూడా క్లినిక్ సిఫార్సు చేస్తుంది.

"డిజిటల్ పరికరాల ఉపయోగంలో పెరుగుదల, ఇంటినుంచి పనిచేయడం ఏర్పాట్లు, మరియు ఆన్లైన్ తరగతులతో, చిన్నవయసువారిలో మరియు పిల్లలలో బైనాక్యులర్ దృష్టి సమస్యలు పెరుగుతున్నాయి. గతంలో ఇటువంటి సమస్యలున్న రోగులు ప్రత్యేక సంరక్షణకొరకు ఇతర నగరాలకు ప్రయాణం చేయవలసివచ్చేది. కానీ, బైనాక్యులర్ విజన్ అండ్ ఆర్థోప్టిక్స్ క్లినిక్ ప్రారంభంతో ఈ ప్రత్యేక చికిత్స విజయవాడ ప్రజలకు చేరువగా అందుబాటులో ఉన్నదని ప్రకటించడానికి మేము ఎంతో సంతోషిస్తున్నాము" అన్నారు డా అనసూవ గంగూలీ కపూర్, ప్రాంగణ అధిపతి, కోడె వెంకటాద్రి చౌదరి (కేవీసీ) ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.

"ఈ సేవ ప్రారంభించిన వెంటనే మేము డ్యేన్ సిండ్రోమ్ ఉన్న 10 ఏళ్ల బాబుకు చికిత్స చేయగలిగాము" అన్నారు శ్రీ రోషన్ యాదవ్, ఆప్టోమెట్రిస్ట్, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విజయవాడ. "బాబుకి మాటలు దాటవేయడం మరియు చదివేప్పుడు రెండుగా చూడటంతోసహా చదవడంలో సమస్యలు ఉండేవి," అనికూడా చెప్పారు యాదవ్. బాబుకు ఒక వారంపాటు దృష్టి చికిత్సా వ్యాయామాల తరువాత బాబులో త్వరితంగా

మెరుగైన సామర్థ్యంతోపాటు చదివే వేగంలో అభివృద్ధి కనబడింది. సౌకర్యవంతంగా చదవడానికి అతని దృష్టి విస్తృతికూడా విస్తరించింది. బాబు తల్లి శ్రీమతి రఫీజా (పేరు మార్చబడింది) "మా బాబును మొదటిసారి 2019లో ఎల్విపిఇఐ విజయవాడకు తీసుకువచ్చాము. అప్పుడే బాబుకు డ్వైన్ సిండ్రోమ్ ఉన్నదని నిర్ధారణ జరిగింది. 2022 నాటికి పుస్తకాలు చదువుతున్నప్పుడు బాబు పదాలను దాటవేస్తున్నాడని మేము గమనించి, తిరిగి ఇక్కడకు తీసుకువచ్చాము. విజయవాడ కొత్త క్లినిక్ లోనే అతనికి అవసరమైన ప్రత్యేక సంరక్షణ అందుబాటులో ఉన్నదని చూసి మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఇప్పుడు ఏ ఇబ్బందిలేకుండా చదవగలుగుతున్నాడు," అన్నారు.

రెండు కళ్లనుంచీ స్పష్టమైన, ఏక, సౌకర్యవంతమైన మరియు సమగ్ర దృష్టిని సాధించడం లక్ష్యంగా ఉన్న బైనాక్యులర్ దృష్టి మరియు ఆర్థోప్టిక్స్ ఆప్టోమెట్రీలో ఒక ఉప-ప్రత్యేక విభాగం. ప్రతి కంటిలోని కేంద్రీకరించే నిర్మాణం లేదా కండరాలు సమన్వయంతో పనిచేయనప్పుడు, అది అనేక బైనాక్యులర్ దృష్టి అనారోగ్యాలు మరియు తలనొప్పి లేదా కంటి అలసటవంటి ఫిర్యాదులకు దారితీయవచ్చు.

విజయవాడ తాడిగడపలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం విజయవాడ మరియు దాని పరిసర ప్రాంతాలలోని ప్రజలకు సమగ్ర ఆధునిక తృతీయశ్రేణి నేత్ర సంరక్షణా సేవలను అందజేస్తున్నది. 2011 సంవత్సరంలో స్థాపించబడిన ఈ కేంద్రం ఎల్విపిఇఐ మూడవ తృతీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం. కేంద్రం 600,000 కు పైగా ఔట్ పేషంట్ పరీక్షలు మరియు 62,218 శస్త్రచికిత్సలు చేసింది. ఇందులో 36% పరీక్షలు మరియు 53% శస్త్రచికిత్సలు ఉచితంగా చేయబడ్డాయి.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.